# ఆచార్య లోకనాథ వల్లూరుకు ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డు

**తేది:22.03.2021**

చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగంలో విభాగాధిపతిగా పనిచేస్తున్న ఆచార్య లోకనాథ వల్లూరు రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డు-2020 సోమవారం నాడు విజయవాడలో ఏపిటూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాంగణంలో శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వర్యులు శ్రీ బాలినేని శ్రీనివాస్‌రెడ్డి గారి చేతుల మీదుగా  అందుకున్నారు.

క్యాన్సర్, మధుమేహం వైరస్‌ల ద్వారా సంక్రమించే వ్యాధులపై పరిశోధనలు చేసినందుకు గాను ఆయనకు ఈ అవార్డు లభించింది. లోకనాథం స్వస్థలం చిత్తూరు జిల్లాలోని వాల్మీకిపురం మండలంలోని జర్రావారిపల్లె. ఈయన 1995లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పట్టా పొందారు. అనంతరం ఈయన అమెరికాలోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలో 6 ఏళ్ళ పాటు పోస్ట్ డాక్టరల్ ఫెలోగా నాడీ మండలంపై పలు పరిశోధనలు చేశారు. ఈయన రూపొందించిన 67 పరిశోధనా పత్రాలు వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈయన పర్యవేక్షణలో 8 మంది పరిశోధక విద్యార్థులు డాక్టరేట్‌లు పొంది వివిధ దేశాల్లోని పరిశోధనా సంస్థల్లో, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


& Technology (APCOS
Vijayawada
APCOST


ఆంధ్రప్రదేశ రాష్ట్ర శాస్త్ర కేతిక మండలి (అప్‌కాస్ట్)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడ
A. P. Sta ncil of Sci & Technology (APCOS
t. of Andhra Vijayawada
APCOST